05ATP27_05ATP27.qxd 23-11-2023 PM 10:52 Page 1



## రెగ్యులర్ లెక్చరర్లుగా పరిగణించాలంటూ గెస్ట్ లెక్చరర్ల ప్రతిఘటన



డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న గెస్ట్ లెక్చరర్లు

**బళ్లారి, నవంబర్23, ప్రభాతవార్త;**
సంవత్సరాల తరబడి తాము ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, అనేకసార్లు ప్రభుత్వానికి తమ సేవలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం తమను అలసత్వం ప్రదర్శిస్తున్నదని ఆరోపిస్తూ నగరంలోని వివిధ కాలేజీల గెస్ట్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో పదాధికారులు గురువారంనాడు ప్రతిఘటన చేపట్టారు. జిల్లాధికారి కార్యాలయంలో ప్రదర్శన జరిపిన వారు తమ న్యాయయుత డిమాండ్లను పరిష్కరించాలని, గతంలో పలుమార్లు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు జరిపినట్లు, అయితే అప్పటికి హామీలు ఇచ్చి, తిరిగి తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తమ సర్వీసును పరిగణించి రెగ్యులర్ లెక్చరర్లుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. స్వీకరించిన అధికారి తక్షణమే ప్రభుత్వానికి విజ్ఞప్తిని పరిగణించేలా లేఖ రాస్తామని చెప్పడంతో లెక్చరర్లు ఆందోళన విరమించారు.

## జస్టిస్ సదాశివ కమిషన్ సిఫారసులు జారీలోకి వద్దు

**- గోర్‌సేన జాతీయ సంఘం డిమాండ్**



ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడిస్తున్న గోర్‌సేన జాతీయ సంఘటన జిల్లా అధ్యక్షుడు చంద్రానాయక్

**బళ్లారి, నవంబర్23, ప్రభాతవార్త;**
న్యాయమూర్తి సదాశివ కమీషన్ నివేదిక సిఫారసులను జారీలోకి తీసుకురాకూడదని గోర్‌సేన జాతీయ సంఘం జిల్లాధ్యక్షుడు చంద్రనాయక్ తదితర పదాధికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పత్రికాభవన్‌లో గురువారంనాడు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన వారు గత బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలో అవకాశంలేని సుప్రీంకోర్టులో విచారణదశలో ఉన్న అంతర్గత రిజర్వేషన్ కేసు విషయంలో జోక్యం చేసుకొని రాష్ట్రంలో అధికారం కోల్పోయి విలవిల్లాడుతున్నదని, ఇప్పుడు అదే కార్యానికి ప్రస్తుత ప్రభుత్వం జోక్యం చేసుకుంటే వచ్చే జిల్లా పంచాయతీ, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోనాల్సి వస్తుందని హెచ్చరించారు. వెనకబడినవర్గాల ఆర్థిక, శైక్షణిక, సామాజిక స్థితిగతులు అధ్యయనం చేసేందుకు నాటి వెనకబడినవర్గాల కమీషన్ అధ్యక్షుడు కాంతరాజ్ నేతృత్వంలో వివిధ కులాల సమీక్ష జరిపింది. ఆ నివేదికను విడుదల చేయాలని డిమాండ్ చేసిన వారు కులాల వారీగా సమీక్ష జరిపి, ఆర్టికల్ 46 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కుల జాతుల ఆధారంగా ఆర్థిక, శైక్షణిక, సామాజిక సమీక్షలు జరిపి అభివృద్ధిలో జరిగిన తారతమ్యతలను గుర్తించి తగు యోజనలు రూపొందించి అమలు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బంజారా, బోవి,కొరచ, కొరమ కులాలకు చెందిన ప్రజలు గతంలో మాదిరిగా మరొకసారి కలిసిగట్టుగా ప్రదర్శన జరిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే పోరాటం చేపడతామని హెచ్చరించారు. కర్ణాటకలో దళితుల ఐక్యతకు భంగం కలిగించేందుకే జస్టిస్ సదాశివ కమిటీ సిఫారసులు జారీలోకి తీసుకురావాలన్న ప్రభుత్వం తలంపుగా ఉన్నట్లు కనిపిస్తున్నదని, దీనిని మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ సందర్భంలో సంఘం పదాధికారులు స్వామినాయక్, ప్రకాష్‌నాయక్, శేఖర్‌నాయక్, క్రిష్ణనాయక్, చరణ్‌రాజ్, శివనాయక్, సంతోష్‌నాయక్, సతీష్ తదితర సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల్ని రెగ్యులర్ చేయాలంటూ డిశంబర్ 1న ప్రతిఘటన

**బళ్లారి, నవంబర్23, ప్రభాతవార్త;**
రాష్ట్రంలో ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, నగరసభల పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల్ని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా డిశంబర్ 1వ తేదీన జిల్లాధికారి కార్యాలయాల ఎదుట బృహత్ ప్రతిఘటన చేపట్టనున్నట్లు కర్ణాటక సమానత సమాఖ్య నాయకులు తెలిపారు. నగరంలో పత్రికాభవన్‌లో గురువారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన సమాఖ్య జిల్లాధ్యక్షురాలు రత్నమ్మ, రామచంద్రలు సంవత్సరాల తరబడి స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ చెత్త తరలింపు వాహనాల డ్రైవర్‌లు, మురికి కాలువల స్వచ్ఛత కార్మికులు, లోడర్స్, క్లీనర్స్, హెల్పర్‌లను రెగ్యులర్ చేయకుండా కేవలం కాంట్రాక్ట్ పద్ధతి కింద పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. వీరందరికీ నేరుగా వేతనాలు చెల్లించాలని, రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించే కార్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని 73, 74 అధికరణల సవరణ ప్రకారం నగర స్థానిక సంస్థలైన మహానగరపాలికె, నగరసభ, పురసభ, పట్టణ పంచాయతీలు, గ్రామ పంచాయతీల పరిధిలో స్వచ్ఛత కార్యాలు, సార్వజనికుల ఆరోగ్యం కాపాడడం, ఆయా స్థానిక సంస్థల కర్తవ్యమని, అయితే ఆ కార్యాన్ని చేపట్టే పౌర కార్మికులు మాత్రం ప్రభుత్వ సౌలభ్యాల నుంచి వంచనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక పౌర కార్మికుల సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం గమనించి తక్షణమే పారిశుద్ధ్య కార్మికుల్ని రెగ్యులర్ చేసే దిశలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం పారిశుద్ధ్య కార్మికులకు అన్వయించేలా జీవో తీసుకురావాలని, అలాగే కార్మికులకు పీఎఫ్ సౌలభ్యం, ఆరోగ్యబీమా, హెల్త్ కార్డులు, వసతి సౌలభ్యం కల్పించాలని చెప్పారు. 2018, 2022లో సుమారు 10 వేల మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు డైరెక్ట్ నియామకం ద్వారా రెగ్యులర్ ఉద్యోగులుగా ఉన్నారని, అయితే ఇంకా అనేక మంది అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ తమ డిమాండ్‌ల సాధన కోసం డిశంబర్ 1వ తేదీన తమగళం వినిపించేందుకు ప్రతిఘటన జరుపుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంలో సంఘం నాయకులు వై.ఉమేష్, వాహనాల డ్రైవర్ల సంఘం నాయకులు ఖాళీప్రసాద్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.



. పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న కర్ణాటక సమానత సమాఖ్య నాయకులు

## వైకేపీ కార్యాలయంలో జేఎంఎల్‌బీసీ సమావేశం



వైకేపీ కార్యాలయంలో జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త**
పట్టణంలోని వైకేపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (జేఎంఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యప్రసాద్‌తోపాటు డీపీఎం రవీంద్రబాబు హాజరుకాగా స్థానిక కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పీఎంఈజీబీ, స్టాండ్ ఆప్ ఇండియా, ఎన్ఎల్ఎం స్కీమ్స్, ఇతర ఇన్సూరెన్స్ స్కీములు, మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలపై బ్యాంకర్లతో అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీనుగ గోపాల్ మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగంలేని దళిత గిరిజనులు పరిశ్రమల ఏర్పాటు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపికచేసి పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు ఇచ్చి సహకరించాలని కోరారు. దీంతో స్పందించిన ఎల్‌డీఎం సత్యప్రసాద్ ప్రతి ఒక్క బ్యాంకు నుండి ఒక ఎస్సీ, ఎస్టీలకు పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిక్కి డిస్ట్రిక్ట్ అధ్యక్షులు రమేష్‌నాయక్, వైకేపీ ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ పంచాయతీరాజ్ డీఈఈపై చర్యలు తీసుకోండి

**-ఈఈ చంద్రశేఖర్ విన్నవించిన కాంట్రాక్టర్ ఎస్.అమానుల్లా**

**ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త**
ఉరవకొండ పంచాయతీరాజ్ డీఈఈ అరుణ్‌కుమార్ కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా, చేసిన పనులకు చెక్ మెజర్‌మెంట్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయనపై చర్యలు తీసుకొని మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బెలుగుప్ప మండలానికి చెందిన కాంట్రాక్టర్ ఎస్.అమానుల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌కు రాతమూలకంగా పిర్యాదు చేశారు. ఈ విషయమై ఆయన ఉరవకొండ విలేఖరులకు గురువారం వివరాలు వెల్లడించారు. తాను బెలుగుప్ప మండలం రామసాగరంలో సచివాలయం, హెల్త్ సెంటర్, ఆర్బీకే, దుద్దేకుంటలో హెల్త్ సెంటర్‌తోపాటు గడప గడపకు మన ప్రభుత్వంకు మంజూరైన నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు చేయడానికి అగ్రిమెంట్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మీరు ఏపని చేయాలన్నా నాకు చెప్పి, నేను చూసిన తరువాతే చేయాల్సి ఉంటుందని అలా చేయకపోతే చెక్ మెజర్‌మెంట్ చేయనని చెప్పడంతో ఆయనకు పనుల వివరాలు చెబుదామని ఫోన్‌చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయరని, కార్యాలయానికి వస్తే అక్కడ అందుబాటులో ఉండరని డీఈఈ వైఖరితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. ఈనెల 21న కార్యాలయానికి వస్తే డీఈఈ అక్కడ లేరని ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని మధ్యాన్నం 3 గంటలకు ఫోన్ లిఫ్ట్‌చేసి నోటికొచ్చినట్లు మాట్లాడారని మీ ఇంజనీర్ వెంట పంపాలని అలా వస్తేనే పరిశీలిస్తానని చెప్పారన్నారు. డీఈఈ ప్రతి కాంట్రాక్టర్‌ను ఇలాగే ఇబ్బందులు పెడుతున్నారని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈఈకు రాతమూలకంగా విన్నవించడం జరిగిందని కాంట్రాక్టర్ ఎస్.అమానుల్లా వివరించారు.

## పెన్నహోబిళంలో అలరించిన బృందావన కోలాటం

**ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త**
హిందూ ధర్మ వరిరక్షణార్థం, హిందూ ధర్మాన్ని మరింత వ్యాప్తి చేయడం కోసం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో జరుగుతున్న ధర్మ ప్రచార వారోత్స వాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృ త్‌నామ సంవత్స రం కర్తీక ఏకాదశి గురువారం 5వ రోజు ఉరవకొం డకు చెందిన లలితా మాస్టర్ బృందంచే జరిగిన బృందావన కోలాటం ఆహుతులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు, కళ్యాణ వేదికలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా కళాకారులు చేసిన నృత్యాలు ఆహుతులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో ఆలచ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీదేవి భూదేవి సమేత నృసింహుని ఉత్సమూర్తుల వద్ద పూజలు చేస్తున్న దృశ్యం



## కుల గణన పైన సర్వేపై శిక్షణ తరగతులు

**అమరాపురం,నవంబర్ 23,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు కుల గణనపై వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులను ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ నెల 27 నుండి డిసెంబర్ 3 వరకు ప్రతి గ్రామంలోనూ వాలంటీర్ల యాప్‌ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి కులగణన నిర్వహించి నివేధిక తయారు చేయాలని దీనికి గ్రామ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాంల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నందు ప్రత్యేక అధికారి నరసింహులు,గ్రామ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



-శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

## బకాయి మొత్తం వసూలు చేయరు.. ఆస్తులమ్ముతున్నా చర్యలు తీసుకోరు..?!

**-ఉప సర్పంచ్ జి.వన్నప్పపై కేసు పెట్టకపోవడంపై 17వ వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్ సభ నుంచి వాకౌట్-పబ్లిక్ పర్పస్ స్థలం తీసుకున్న వ్యక్తి దాన్ని అమ్ముకున్నా పట్టించుకోలేదన్న 11వ వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు-ఆద్యంతం నిలదీతలు, నిరసనలతో ప్రజా సమస్యలపై చర్చ లేకుండానే కొనసాగిన పంచాయతీ సమావేశం**





పాలక పక్షాన్ని నిలదీస్తున్న 17వ వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్, వివరాలు వెల్లడిస్తున్న సర్పంచ్ మీనుగ లలిత,



వార్డు సభ్యులను సంప్రదించకుండా అజెండా తయారు చేయడం ఆగ్రహం వ్యక్తం చేస్తున్న 9, 11 వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, మీనుగ రామాంజినేయులు

**ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త**
బాధ్యతాయుతమైన ఉప సర్పంచ్ స్థానంలో వున్న జి.వన్నప్ప పంచాయతీకు బకాయిపడ్డ డబ్బు 1.6లక్షలరూపాయలను నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లించకపోయినా, విలువైన పబ్లిక్ పర్పస్ స్థలం 4.5 సెంట్లను కొందరితో కలిసి విక్రయించుకున్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని 17వ వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్ పాలక పక్ష్యాన్ని నిలదీశారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ సాధారణ సమావేశం జరుగగా నూతన ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ పాల్గొన్నారు. సమావేశంలో పాలకపక్షం వైఖరిని తీవ్రంగా ఎండగట్టిన వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్ సభ్యులకు విలువివ్వని సమావేశంలో ఉండలేనంటూ ఆయన సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. నావార్డులో పంచాయతీ ఆధ్వర్యంలో జరిగే వివిధ పనులకు సంబంధించి ఆ వార్డు ప్రజాప్రతినిధి అయిన నాకే సమాచారం లేదని ప్రజలు నాకు ఓట్లు వేసి గెలిపించలేదా అంటూ 9వవార్డు సభ్యుడు చేజాలప్రభాకర్ వాపోయారు. 8వవార్డు ఆంజినేయస్వామి ఆలయంవద్ద ముగురునిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శాశ్వితచర్యలు చేపట్టాలని పంచాయతీ సమావేశాలు, గ్రామసభల్లో కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సమస్యలు తెలుసుకోకుండా సమావేశం అజెండా తయారు చేస్తున్నారని 11వ వార్డు సభ్యుడు మీనుగ రామాంజినేయులు వాపోయారు. సంవత్సరాలు గడుస్తున్నా వార్డుల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదని సమావేశాలు టీతాగి, బిక్కెట్ తినడానికన్నట్టు జరుగుతున్నాయని వాపోయారు. పట్టణంలోని 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన గల చేనేత సొసైటీ కోసం పబ్లిక్ పర్పస్ స్థలం 13 సెంట్లు పొందిన కొత్త శ్రీనివాసులు అనే వ్యక్తి ఆ స్థలాన్ని ప్లాట్లువేసి సెంటు 11 లక్షలు చొప్పున అమ్ముకున్నా చర్యలు తీసుకోలేదని ఆయన వాపో యారు. సదరు వ్యక్తి శివరామిరెడ్డి కాలనీలోనూ పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం తీసుకొని ప్లాట్లు వేయడానికి యత్నించగా కోర్టుకు వెళ్లి చివర్లో అన్నదమ్ములు ఆస్తులు పంచుకున్నట్లు 20 సెంట్ల చొప్పున తీసుకునేలా ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. మా వార్డులో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయినా పట్టించుకోవడంలేదని వెంటనే సిస్టం ట్యాంకు, బోరు ఏర్పాటు చేయాలని 10వ వార్డు సభ్యురాలు సద్దుల మౌనిక కోరారు. కాగా అజెండాలో ఆగస్టు 15న పూలహారాలు కొనగోలు బిల్లు 9,000 రూపాయలు, షాలువాల బిల్లు 1,320 రూపాయలు, సచివాలయాలకు నీటి క్యాన్ల బిల్లు నెలకు 5,000 రూపాయలు చొప్పున, వివిధ సిస్టం ట్యాంకులకు చెందిన మోటార్ల రిపేర్ల బిల్లు దాదాపు లక్ష రూపాయలు, జగనన్న కాలనీలో గృహ ప్రవేశాల కార్యక్రమం, ఫ్లెక్సీల బిల్లు 13,600 రూపాయలు, చివరికి గృహ ప్రవేశాల సమయంలో నాయకులకు కప్పిన షాలువాల బిల్లు సైతం పెట్టడం, కంటెజెన్సీ పేరుతో లక్ష రూపాయల వరకు బిల్లులు పెట్టడం విమర్శలకు తావిచ్చింది.

## పేదరికాన్ని పారద్రోలడమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

**- జీవిత గమ్యానికి కంటిచూపు మార్గం - లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు**





వృద్ధురాలి కంటిని పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ ప్రియ. వృద్ధురాలి కంటిచూపు ఎంతమేర మందగించిందో పరిశీలిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వైద్యసిబ్బంది.

**పామిడి, నవంబర్ 23 ప్రభాతవార్త**
రాజకీయాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, పామిడి లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయయుడు పేర్కొన్నారు. పట్టణంలోని షాధీఖానాలో లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బుధవారం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని తెలిపారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రియ మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళను నిర ్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

కంటిచూపుకు సంబంధించి బెంగుళూరులోని శంకర కంటి ఆసుపత్రి అన్నిరకాల వైద్య సధుపాయాలను అందిస్తూ ఆపరేషన్లను చేస్తుందని అందువల్ల ఎవరూ నాటు వైద్యం చేయించుకోవద్దని అలాచేస్తే కంటిచూపు పూర్తిగా పోతుందని వివరించారు. అనంతరం కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ ప్రియ కంటిచూపు మందగించిన వారికి పరీక్షలను నిర్వహించి పలువురిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. ఆపరేషన్లకు రెఫర్ చేసిన వారందరినీ సాయంత్రం ప్రత్యేక వాహనాల్లో బెంగుళూరుకు తరలించిన ఆసుపత్రి ఆర్గనైజర్లు శివకుమార్ అక్కడ వారికి బోజన వసతిని కల్పిస్తూ ఆపరేషన్లు చేసిన అనంతరం తిరిగి పామిడికి సురక్షితంగా చేరుస్తామని వివరించారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో షాదీఖానా కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో నేషనల్ నింబుల్ హూమన్‌రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గద్దల మల్లిఖార్జున, మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ మహబూబ్‌బాషా, పామిడి అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, కార్యదర్శి రఘువీర్‌రావు, ప్రచార కార ్యదర్శి రోషన్‌జమీర్, కోశాధికారి షేక్షావలి, డైరెక్టర్లు సాయికుమార్, సుహాన్‌కుమార్, సురేష్‌కుమార్, గంగశేఖర్, ఆరోగ్యమిత్ర బాబు, శంకర కంటి ఆసుపత్రి, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొనా ్నరు.

## హలుకూరులో ఈ రాష్టానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



వైకాపా నాయకులు పాల్గొన్న దృశ్యం

**అమరాపురం,నవంబర్ 23,ప్రభాతవార్త:**
అమరాపురం మండలం హలుకూరు గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమక్క అధ్యక్షత వహించగా,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,జేసిఎసన కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్‌త్రిలోక్,ఎంపిపి ఈరన్న,ఈఓఆర్‌డి నాగమణి,గ్రామ కార్యదర్శి నరేష్ బాబు,ఎంపిటిసి పుష్ప మైలారప్ప, సచివాలయ కన్వీనర్ రామ్మూర్తి,డిలర్ దివాకర్,పీల్డ్ అసిసెంట్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డుమర్రి సచివాలయంలో ఏపికి జగనే ఎందుకు కావాలి



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

**యల్లనూరు, నవంబర్ 23 ప్రభాతవార్త**
మండలంలోని గొడ్డుమర్రి గ్రామ సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనేఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని సర్పంచు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షులుఈశ్వర్‌రెడ్డి, సచివాల యం కన్వీనర్ రమేష్, షబ్బీర్, వైస్‌సర్పంచు పెద్దన్న, వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, నాగరంగయ్య, ఓబులేసు, నాయకులు ప్రభాకర్, సచివాలయం సిబ్బంది, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాలదారులకు బిక్ష ఏర్పాటు

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 23, ప్రభాతవార్త**
మండంలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం శ్రీ విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత కట్టుబడి మస్తాన్ మాలదారులకు బిక్ష ఏర్పాటు చేశారు. తన వంతు సేవా కార్యక్రమాల్లో భాగంగా దాదాపు 200 మంది మాలదారులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టినట్లు మస్తాన్ తెలిపారు. ప్రతి యేటా మాలదారులకు బిక్ష ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అదించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు మస్తాన్ తెలిపారన్నారు. ఈ సందర్భంగా అన్నదాత మస్తాన్‌కు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు మరియు మాలదారులకు ధన్యవాదాలు తెలియచేశారు.

06ATP27_06ATP27.qxd 23-11-2023 PM 10:48 Page 1



# యువత ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు పునాది వంటివి

**- ఆర్‌కెపిఎల్ మెగా టోర్నమెంట్ ప్రారంభంలో రమాకాంత్‌రెడ్డి**

సోమందేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు రామకాంత్‌రెడ్డి

తన తండ్రి పెనుకొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారాయణరెడ్డి ఆశయాలు, ఆశీస్సులతోనే ఆర్‌కెపిఎల్ మెగా టోర్నమెంట్‌ను ప్రారంభించినట్లు పెనుకొండ నియోజకవర్గ వైకాపా నాయకులు ఎ స్.రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం మండల కేంద్రంలోని హిందూపురం రోడ్డు పక్కన ఉన్న క్రీడా మైదానంలో ఆర్‌కెపిఎల్ మెగా టోర్నమెంట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. సుమారు 80 టీంలు పోటీలలో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా ప్రారంభోత్స వ కార్యక్రమానికి పెనుకొండ నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు బాబుల్‌రెడ్డి హాజరయ్యారు. క్రీడాకారులను ఉద్దేశించి రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పె నుకొండ నియోజకవర్గంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో క్రికెట్‌కు పెద్ద ఎత్తున ఆదరణ ఉందని, దానిని స్ఫూర్తిగా తీసుకుని తాము క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈపోటీల్లో ప్రథమవిజేతకు రూ.లక్ష,ద్వితీయ విజేతలకు రూ.50వేలు ఇస్తామని, అదే విధంగా మ్యాన్‌ఆఫ్‌ద మ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌ద సీరిస్, పోటీల్లోపాల్గొన్న ప్రతిజట్టుకు ఒకబ్యాట్‌ను ఉరచితంగా అందిస్తామన్నారు. ఈసందర్భంగా ప్రారంభ మ్యాచ్‌లో సోమందేపల్లికి చెందిన చెన్నారెడ్డి అలవెన్స్,గణేష్‌అలవెన్స్ పోటీపడగా గణేష్‌అలవెన్స్ గెలుపొందింది. అనంతరం రెండో మ్యాచ్‌లో పెనుకొండ అన్నుటీం, గోరంట్ల టీంలు తలపడగా పెనుకొండ టీం గెలుపొందింది. కార్యక్రమంలో పెనుకొండ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, రొద్దంఅక్కులప్ప, పరిగి బాలాజీ, ఈదులబళ్లాపురం నాగభూషణరెడ్డి, రొద్దం నారాయణరెడ్డి, లక్ష్మీనరసప్ప, నాగినేని చెరువు సర్పంచు అంజినాయక్‌లతోపాటు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాడిమర్రిలో సత్యసాయి జంతి వేడుకలు

తాడిమర్రి, నవంబర్ 23 ప్రభాతవార్త




మిఠాయిలు పంచుతున్న దృశ్యం

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను గురువారం తాడిమర్రిలో ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై పుట్టపర్తి సాయిబాబా చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మద్రాసు పుల్లయ్య మాట్లాడుతూ.. కనిపించే దేవుడు సత్యసాయి బాబా అని ఆయన చేసిన మంచి పనుల వల్లే ఆయన దేవుడుగా మారారన్నారు. ఈ నాడు మనం తాగునీరు తాగుతున్నామంటే అది బాబాచేసిన మంచి సేవ అన్నారు. గ్రామీణప్రాంతాల్లో గుక్కెడు నీటికోసం అగచాట్లుపడుతున్న పరిస్థితులను గమనించి చిత్రావతి రిజర్వాయర్ నుంచి వేలాదిగ్రామాల ప్రజలకు తాగునీటి వసతికల్పించారని, అపరభగీరథుడిగా బాబా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా ఆయన మిఠాయిలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బదిరి, శ్రీనివాసులు, రంగయ్య, యల్లప్ప, వీరబొమ్మ సత్యమయ్య, వాసు, బాలరెడ్డి తదితరులు పాల్గొని భజనలు చేశారు.

# కారు ఢీ.. విద్యార్థినికి తీవ్ర గాయాలు

పావగడ, నవంబర్ 23 ప్రభాతవార్త



గాయాలైన విద్యార్థిని రాజేశ్వరి

పావగడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు ఢీ కొనడంతో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న రాజేశ్వరి అనే విద్యార్థినికి తలకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.



తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

వివరాల మేరకు రామయ్యన పాల్యానికి చెందిన రాజేశ్వరి పావగడ పట్టణ సమీపంలోని కురబరహళ్లి గేటు వద్ద ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నదని కళాశాల వదిలిన తర్వాత పావగడ పట్టణానికి నడుచుకుంటూ వస్తున్న సమయంలో కొత్తూరుకు చెందిన కారు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం బెంగుళూరు నిమాన్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. విద్యార్థిని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. కారు డ్రైవర్ యోగరాజును అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా..** తహశీల్దారు కార్యాలయం ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కురబహళ్లి గేట్ సమీపంలో మహిళా డిగ్రీ కళాశాల ఉందని అక్కడ బస్సులు నిలపరని కళాశాలకు పోయేటప్పుడు వదిలిన తర్వాత పావగడ పట్టణానికి రావాలంటే నడుచుకుంటూ రావాలని దీనితో అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. గురువారం కళాశాల వదిలిన తర్వాత పావగడకు రావడానికి నడుచుకుంటూ వస్తున్న రాజేశ్వరిని కారు ఢీకొనడంతో తీవ్రగాయాలుఅయినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి డిగ్రీ కళాశాల వద్ద బస్సును ఆపి విద్యార్థులకు అనుకూలంగా కల్పించాలని కోరుతూ తహశీల్దారుకు వినతిపత్రం అందించారు.

# ఇరిగేపల్లిలో వై ఏపి నీడ్స్ జగన్

అగళి, నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ఇరిగేపల్లి గ్రామంలో వైకాపా నాయకులతోపాటు అధికారులు కలిసి ప్రారంభించారు. ముందుగా సదరు పంచాయితీకి సంక్షేమం ద్వారా అందిన బోర్డును ప్రారంభించారు. బస్టాండ్ ప్రాంతంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యర్కమాల్లో దూసుకెళ్తోందని, అందుకు మరోసారి జగన్‌కు పట్టం కట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, నాయకులు నారాయణ, కృష్ణమూర్తి, మారన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుడిగాలి పర్యటనలో పాఠశాలల తనిఖీ

అగళి, నవంబర్ 23 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న ఎంఈఓ భాస్కర్

ఎంఈఓ భాస్కర్, రెండో ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడులు కలిసి అగళీ మండలంలోని పాఠశాలలను తనిఖీ చేశారు. రామాపురం, ఆర్‌జిహళ్లి, బొమ్మాసనపల్లితోపాటు అగళి ఆదర్శ పాఠశాల, కెజిబివి పాఠశాలలను తనిఖీ చేయడంతోపాటు విద్యార్థులకు వడ్డిస్తున్న మెనూను పరివీలించారు. విద్యార్థులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తున్నారన్న విషయాన్ని తనిఖీల్లో ఉపాధ్యాయులు, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి రేణుకా కామరాజు, అగళి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా మెనూ అందించడం లేదని, మెనూ బోర్డు పెట్టలేదని సభలో ప్రస్తావించారు. అందుకే ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంఈఓ తనిఖీ చేశారు.

# ఆర్‌బికెల ద్వారా రాగులను కొంటాం

**- జిల్లా పౌర సరఫరాల అధికారి అశ్వర్థనారాయణ**

అగళి, నవంబర్ 23 ప్రభాతవార్త



ఆర్‌బికెలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా పౌర సరఫరాల అధికారి అశ్వర్థనారాయణ ఆర్‌బికెలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు సాగు చేసుకోవడానికి రాగి విత్తనాలను సబ్సిడితో అందజేసిందని, అదే విధంగా రాగుల దిగుబడి అనంతరం రైతులకు ఇబ్బందులు లేకుండా ఎలాంటి దళారి వ్యవస్థతో ఇబ్బందులు పడకుండా, కమిషన్లు లేకుండా రైతుల వద్ద నుంచి రాగులను మంచి ధరలకు కొనుగోలు చేస్తుందని, రైతుల నుంచి కొనుగోలు చేసిన రాగులను తిరిగి ఎఫ్‌పి షాపుల ద్వారా సబ్సిడి ధరలకు రాగులను కార్డు దారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సురేష్, సింగిల్ విండో సూపర్‌వైజర్ భోగన్న, ఎంపిఈఓ దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 వైకాపా ఆశావాహుల్లో రేకులకుంట హనుమంతరాయప్ప

మడకశిర డిసెంబర్ 23 ప్రభాతవార్త;



రేకులకుంట హనుమంతరాయప్ప

వెనుక బడిన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపే అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అని రేకులకుంట హనుమంతరాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హనుమంతరాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు ప్రతి పార్టీకి ఎంతో కీలకమైనవని అన్ని పార్టీలు ఒకరికొకరు గట్టి పోటినిచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. వీరిని ఎదుర్కొనాలంటే నియోజకవర్గంలో మంచి పట్టున్న వ్యక్తికి టికెట్ ఇవ్వాలని అనేక మంది ప్రజలు చర్చించుకొంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రేకులకుంట హనుమంతరాయుడు కూడా వైకాపా టికెట్ రేసులో ఉన్నట్లు అతని మాటలను బట్టి తెలుస్తోంది. ఎన్నికల నగరా మ్రోగకపోయినా ఆశావాహులు రోజురోజుకు అంతకంతకు పెరుగుతూనే ఉన్నారు. తాను కూడా నియోజకవర్గ వ్యాప్తంగా తనకు అనుకూలమైన వారిని కలుస్తూ తనను ప్రతిపాదించి బలపరచాలని కోరుతున్నారు. గత ఎన్నికల సమయంలో అధిష్ఠానానికి వ్యక్తిగత వివరణతో (బయోడేటా) కలసి టికెట్ ఆశించిన వ్యక్తులలో రేకులకుంట హనుమంతరాయప్ప ఒక్కరు. టికెట్ రాకపోయినప్పటికి నిరాశ చెందక పార్టీ అభివృద్ధికి తన వంతుగా సేవలు అందిస్తూనే ఉన్నారు. వైకాపా అభివృద్ధికి, ప్రజలకు సేవచేసిన అనుభవం కూడా ఉంది. అప్పట్లో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు కదిరి తాలూకా నంబులపూలకుంటలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపి ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపి తను కూడా పాదయాత్రలో పాల్గొన్నాడు. నియోజకవర్గంలో మంచి పట్టున్న వ్యక్తికూడా అని ప్రజలు అనుకొంటున్నారు. రానున్న ఎన్నికలలో రేకులకుంట హనుమంతరాయప్పకు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నానని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ

విడపనకల్లు, నవంబర్ 23 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

మండలంలోని గడేకల్లు గ్రామంలోని ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయాధికారి పెన్నయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలోని ఎరువుల నిల్వలు, రికార్డులను తనిఖీ చేశారు. శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్స్ నవీకరణ చేయకపోవడం ఎరువులు, పురుగుమందులకు సంబంధించి రికార్డులను చూపకపోవడం వల్ల దాదాపు 2,43,325 రూపాయల విలువ కలిగిన స్టాక్స్ విక్రయం నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విఎఎలు పాల్గొన్నారు.

# నసనకోట బిసి గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలు

రామగిరి, నవంబర్ 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న పాఠశాల ప్రిన్సిపాల్ మునిరత్నమ్మ

శ్రీ సత్యసాయి జిల్లాలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలు టేకులోడు, నసనకోట, బుక్కపట్నం, గుడిబండ



క్రీడాపోటీలు నిర్వహిస్తున్న క్రీడాకారులు

విద్యార్థినులకు గురువారం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే నసనకోట గురుకుల పాఠశాలలో గేమ్స్, అథ్లెటిక్స్‌లో జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ మునిరత్నమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఈ బాలికల జట్టు మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాలయ సంస్థ విజయవాడ వారు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో వచ్చే నెల డిసెంబర్‌లో పాల్గొంటారని ఆమె తెలిపారు. జిల్లా స్థాయిలో జట్టును నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పిఈటి సుమలత ఆధ్వర్యంలో జడ్పిహెచ్‌ఎస్ స్కూల్ నసనకోట పిఈటి ఛామంతితో కలిసి ఎంపిక కచేశారు.

# క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పై అధికారులకు నివేదిస్తా..!

**-కరవు పరిస్థితుల క్షేత్ర పరిశీలనలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ**

ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త



కోనాపురంవద్ద ఆముదం పొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

మండల వ్యాప్తంగా నెలకొన్న తీవ్ర కరవు పరిస్థితులపై సమగ్ర వివరాలతో పై అధికారులకు నివేదికను అందజేయడం జరుగుతుందని జిల్లా వ్యావసాయాధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉరవకొండ మండలాన్ని కరవు మండలంగా ప్రకటించిన క్రమంలో గురువారం ఆమె ఉరవకొండ మండల పరిధిలోని కోనాపురం, చిన్నముష్టూరు గ్రామాల్లో కంది. ఆముదం పంట పొలాలను ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్‌లతో కలిసి సందర్శించారు. రైతులు సాగు చేసిన పంటల స్థితిగతులపై ఆరా తీశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా తాము సాగు చేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయామని తమకు పంటనష్ట పరిహారంతోపాటు బీమా వర్తింపజేయాలని జిల్లా వ్యవసాయాధికారికు రైతులు ఈ సందర్భంగా విన్నవించారు. దీంతో స్పందించిన డీఏఓ ఉమామహేశ్వరమ్మ వాస్తవ పరిస్థితులపై పై అధికారులకు నివేదిక పంపి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# వై.రాంపురం గ్రామంలో మిరప పంట దొంగతనాలు..!

**-పోలీసులకు పిర్యాదు చేసిన బాధిత రైతులు -ఆరుగాలం శ్రమ దొంగలపాలైందని రైతుల ఆవేదన**

ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త



మిరప చెక్కుకు మిరపకాయలు లేవని చూసుతున్న రైతు దంపతులు ఎర్రిస్వామి, అంజలి



పంట ఎత్తుకెళ్లారని పోలీసులకు పిర్యాదు చేయడానికి వచ్చిన రైతు దంపతులు నారాయణ, పుష్పావతి

మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో మిరప పంట దొంగతలాలు జోరుగా కొనసాగుతున్నాయి. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిరప పంటను దొంగలు రాత్రికిరాత్రే పీక్కొని వెళుతున్నారు. గ్రామానికి చెందిన రైతు దంపతులు ఎర్రిస్వామి, అంజలికు చెందిన 3 ఎకరాల్లోని కోత దశలోవున్న బ్యాడిగ కడ్డీ రకం పంటను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు గురువారం విలేఖరులకు తెలిపారు. రెండు రోజుల క్రితం తన భార్య అంజలి ఊరికెళ్లడంతో పొలంలోకి వెళ్లకుండా తాను బయట నుంచే ద్విచక్రవాహనంలో వెళుతూ పంటను చూసి వచ్చానని ఎర్రిస్వామి తెలిపారు. గురువారం పొలంలోపలికి వెళ్లి చూస్తే చెట్లకు మిరపకాయలే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ బ్యాడిగ కడ్డీ రకం మిరపకాయలు 53వేల రూపాయలు ధర పలుకుతోందని మోదటి కోతకు కనీసం 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చేదని 5 లక్షల రూపాయలు నష్టపోయానని వాపోయారు. ఇదిలావుండగా 3 రోజులక్రితం అదేగ్రామానికి చెందిన వడ్డే నారాయణ, పుష్పావతి రైతు దంపతులు సాగు చేసిన 3 ఎకరాల డబ్బీ రకం మిరప పంటలో దాదాపు 3 క్వింటాళ్ల పంటను గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దౌర్జన్యంగా పీకొ క్కని వెళ్లిపోగా బాధిత రైతులు న్యాయంకోసం పోలీసులనుఆశ్రయించారు. బాధిత రైతులు విలేఖరులతో మాట్లాడుతూ మాకు జరిగిన అన్యాయం గూర్చి పోలీసులకు పిర్యాదు చేస్తే పిర్యాదు వెనక్కు తీసుకోవాలని లేకుంటే ఊళ్లో ఉండనివ్వమని కొందరు పెద్దమనుషులు ఒతి డి తెస్తున్నారని విలేఖరుల ముందు వాపోయారు. తాము పంట సాగుకోసం 6 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టామని వ్యవసాయం తప్ప మాకు మరొక జీవనాధారంలేదని మాకు ఇప్పుడు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం కానరావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**వెంటనే చర్యలు తీసుకుంటాం :** వై.రాంపురం గ్రామంలో మిరప పంట దొంగతనాలపై వెంటనే చర్యలు తీసుకొని బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని యుపీఎస్ సీఐ తిమ్మయ్య, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి విలేఖరులకు తెలిపారు.

# అవతార ప్రకటన క్షేత్రంలో ఘనంగా సత్యసాయి 98వ జయంతి వేడుకలు

**-బంగారు పతక విజేత శిరీషకు బహుమతి ప్రదానం**

**-ముఖ్య అతిథిగా హాజరైన యుపీఎస్ సీఐ తిమ్మయ్య**



బాల సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం



అనాధ పిల్లలకు వస్త్రాలను పంపిణీ చేసిన దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త

సత్యసాయిబాబా 98వ జయంతోత్సవాలు గురువారం బాబా అవతార ప్రకటన క్షేత్రమైన ఉరవకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి, ఉదయం బాలసాయి మందిరంలో బాబా విగ్రహానికి అష్టోత్తర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భజన మందిరంలో సత్యసాయిబాబా,షిరిడిసాయిబాబా చిత్రపటాలను ప్రత్యేకంగా అలంకరించిన ప్రార్థన, అగ్నిహోత్రం, సాయి సంకీర్తన, భజన కార్యక్రమాల అనంతరం మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం జరిగినకార్యక్రమానికి యుపీఎస్ సీఐ తిమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన డిగ్రీ విద్యార్థిని శిరీషతోపాటు ప్రతిభ కనబర్చిన మరో 11మంది విద్యార్థులకు ప్రోత్సాహకబహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలుమాట్లాడుతూ ప్రపంచదేశాలకు ప్రేమతత్వాలను చాటి సత్యసాయిట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసినసత్యసాయి కలియుగదైవంగా కొలవబడ్డారని ఆయనచూపిన సేవామార్గం ఎందరికో స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దాశెట్టి రామాంజినేయులు, సమితి ముఖ్యులు దండా జయరాములు, యువజన విభాగం కో ఆర్డినేటర్ పి.రాజశేఖర్, బాల వికాస్ విద్యా విభాగం కో ఆర్డినేటర్లు కె.విజయప్రభ, వి.యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు రాకెట్ల విద్యార్థిని పుష్పలత

**-అభినందించిన హెచ్‌ఎం షకీలాబాను, పీడీ చంద్రశేఖర్**

ఉరవకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి పుష్పలతతో హెచ్‌ఎం షకీలా బాను పీడీ చంద్రశేఖర్

మండల పరిధిలోని రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పుష్పలత అనే విద్యార్థిని అండర్-17 జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్‌ఎం షకీలాబాను, పీడీ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు నంద్యాలలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో జిల్లా నుండి 24 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 8 మంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. రాకెట్ల పాఠశాల నుండి పోటీల్లో పాల్గొన్న భాను, తనుజ, కవిత, పావని, శృతి, సుస్మిత, పుష్పలత, మారుతిలు వివిధ పోటీల్లో పతకాలు సాధించారన్నారు. పుష్పలత డిసెంబర్ 17న మహారాష్ట్రలోని లాతూరు జిల్లా ఉద్గిరి నగరంలో జరిగే పోటీల్లో పాల్గొనబోతోందని వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పుష్పలతను అభినందించి జాతీయస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి

**– మాజీ ఎమ్మెల్యే సుధాకర్**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్ దృశ్యం

అమరాపురం,నవంబర్ 23,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలో సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆశీస్సులతో చేపట్టుతున్న కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమాన్ని రెండవ రోజు శివరం మరియు హేమావతి గ్రామ పంచాయతీలలోని గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురుమూర్తి ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ దేశ భవిషత్తు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేతులలో ఉందని ప్రజలు దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను కూడా అభివృద్ధి పథంలో నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో తురుగుతూ ప్రజలకు కాంగ్రెస్ చేయు మేలును గురించి వివరించారు. స్థానికంగా ఉన్నప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని మండలాల్లో విశేష స్పందన లభిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ప్రభుత్వం స్పందించి రైతులకు పంట నష్ట పోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని జిల్లాలోని అన్నిమండాలలను కరువు మండలాలుగా ప్రకటించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రె స్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే విజయానికి నాందిఅని ఆయనపేర్కొన్నారు. ఈకార్యక్రమంనందు కాంగ్రెస్ పార్టీనాయకులు గురుమూర్తి, మాజీ సర్పంచ్‌లు నరసింహప్ప, గుణహళ్లి హనుమంతరాయ, మాజీ ఆలయకమిటీచైర్మన్ ఎం.నాగరాజు, నాచేపల్లి శివకుమార్, విశ్వనాథ్, పాపేగౌడ్, హనుమంతు, మహాలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్వామీజీ చేతుల మీదుగా వాసవి కళ్యాణమంటప నిర్మాణపు భూమి పూజ

అమరాపురం,నవంబర్ 23,ప్రభాతవార్త:



స్వామీజీ చేతుల మీదుగా భూమి పూజ దృశ్యం

మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత కళ్యాణ మండప నిర్మాణమునకు మైసూరు దక్షిణామూర్తి పీఠధిపతులు సినిమా ఆనంద సరస్వతి స్వామి వారి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత ఉత్సవమూర్తి ఆర్యవైశ్యులు భూమి పూజ కార్యక్రమం స్థలంలోకి ఊరెగింపుగా తీసుకోని వచ్చి ఆలయ అర్చకులు నరసింహ పట్టారు హారీస్ బట్టర్, అశ్వత్ నారాయణ శాస్త్రీ సమక్షంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చినదయానంద సరస్వతి స్వామి వారి దివ్యసానిధ్యం నందు పాదోదకాలకు విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా ఆర్యవైశ్య మహిళలు గంగా పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ దైవ కార్యలు చేపట్టడానికి ముఖ్యంగా భక్తిశ్రద్దలు మరియు వినయ విధేయతలు అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపయేగపడడంతో పాటు సత్కార్యాలు నిర్వహించడానికి చేయూతనిచ్చినట్లు అవుతుందన్నారు. అనంతరం స్వామిజీకి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష సన్మాణ కార్యక్రమాని, గురు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అమరాపురం సర్పంచ్ వాగేష్ మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, గణేష్, మారుతి ప్రసాద్, దాదా పీర్, మడకశిర పురుషోత్తం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు వాసవి కళ్యాణ మండపం నిర్మాణం స్థలం నందు భూమి పూజ యందు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు వారికి సర్మాణం చేశారు.

# కంటి ఆపరేషన్లు చేయించుకున్న రైతుల పరామర్శ

విడపనకల్లు, నవంబర్ 23 ప్రభాతవార్త



కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరామర్శిస్తున్న దృశ్యం

మండలంలోని ఉండబండ గ్రామంలో సర్వేంద్రియానం నయనం ప్రధానం కార్యక్రమంలో భాగంగా జైకిసాన్ ఫౌండేషన్, ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 16న ఉచిత కంటి వైద్యశిబిరంలో 56 మంది నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య బృందం మందులు అందించారు. వారిలో పది మందికి కంటి ఆపరేషన్లు చేశారు. అయితే గురువారం సాయంత్రం జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు కంటి ఆపరేషన్లు చేయించుకున్న రైతులను పరామర్శించి పండ్లు అందచేశారు. అనంతరం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉండబండ గ్రామ ఆదర్శ రైతు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- మరొకసారి సీఎం జగన్‌ను ఆశీర్వదించండి**

గుమ్మఘట్ట, నవంబర్ 23 ప్రభాతవార్త



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశం



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా ప్రజలకు చేరవేయటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్ బోర్డును ఆవిష్కరణ చేసి ఎందుకు జగన్ కావాలి అనే కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో ప్రజలు తెలిపిన కష్టాలను అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర క ఆర్యదర్శి బిటిపి గోవిందులు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థకు నాంది పలికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను వాలెంటీర్లచే అందిస్తూ అవ్వ తాత మోములో చిరునవ్వు, అక్క చెల్లెమ్మలకు భరోసా, విద్యా కానుకచే చదువుకు పెద్దపీట ఇలా అన్ని వర్గాల వ ఆరికి మేలు చేకూరుస్తూ పరిపాలన సాగిస్తున్న జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి భవాని ఈఓ ఆర్‌డి సురేష్‌బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, రైతు సంఘం ఉపాధ్యక్షులు కోనాపురం నాగిరెడ్డి, పూలకుంట సుధాకర్‌రెడ్డి, గుమ్మఘట్ట రాఘవేంద్రరెడ్డి, బిటిపి పల్లకి రెడ్డి, బిటిపి సచివాలయం కన్వీనర్ వన్నూరుస్వామి, గలగల ఈరన్న, సర్పంచులు రాజేష్, రమేష్, ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

